సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా పోరాటాలు

నినదిస్తున్న విప్లవ పార్టీ నాయకులు

ఖమ్మం, మార్చి 4 : సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని జర్మన్ కమ్యూనిస్టు పార్టీ (ఎంఎల్) పీడీ నాయకులు సుష అన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆలిండియా యూనిటీ మహాసభలు ఖమ్మంలోని(డీవీకే, భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో సోమవారం ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పీసీసీ సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించగా.. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆహ్వానం పలికారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చి.. ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుష ప్రసంగిస్తూ పోరాట పఠిమను మరింతగా ప్రదర్శించేందుకు విప్లవ పార్టీలు ఏకమై మస్‌లైన్‌గా ముందుకెళ్లడం గొప్ప విషయమన్నారు. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ(మసాల్) కేంద్ర నాయకుడు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే పార్టీగా ఆవిర్భవించడం అంతర్జాతీయ ముఖ చిత్రంలో మంచి పరిణామమన్నారు. భారత్‌లోని బహుళ విధానం స్థానంలో ఒకే మతం, ఒకే నేషన్ తీసుకొచ్చేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ పని చేస్తున్నాయన్నారు. భారత్‌లో ఆర్ఎస్ఎస్ నిరంకుశత్వాన్ని నెలకొల్పడానికి ధర్మం పేరుపై ప్రయత్నిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే శ్రీలంక నుంచి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపించింది. కార్యక్రమంలో యూనిటీ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు మురుగేషన్ పరస్రామన్, సీపీఐ(ఎంఎల్) రెడ్‌ఫ్లాగ్ నాయకులు, మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటు రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్‌సింగ్ వి, దేవత శర్మ, కే రమ, కేజీ రామచందర్, రిషి పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

సత్తుపల్లి టౌన్, మార్చి 4: పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు డాక్టర్ జీ నర్సింహారావు, దారా కృష్ణారావు, ఎం ప్రభాకరరెడ్డిలు ఈ విద్యాసంవత్సరం చివరి వరకు భోజనానికి అయ్యే ఖర్చు భరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, డాక్టర్ మట్టా దయానంద్, పానెం రామచందర్‌రావు, మధు, పీర్‌సాహెబ్, చెన్నారావు, శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

మిర్చి మార్కెట్‌లో దళారుల దాడులను అరికట్టాలి

ఖమ్మం వ్యవసాయం, మార్చి 4 : నగర వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చియార్డులో దళారుల దాడులను అరికట్టాలని సీపీఐ (ఎంఎల్) అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మిర్చియార్డు ఎదుట పార్టీ నాయకులతో కలిసి నిరసనకు దిగారు. నిత్యం ఐదుజిల్లాల నుంచి రైతులు మార్కెట్‌కు మిర్చిపంట తీసుకొస్తున్నారని, రైతులను నిలువునా దోపిడీ చేస్తూ వ్యాపారులు పబ్బం గడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. మిర్చి రైతులు నష్టపోకుండా పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, మండుల రాజేంద్ర ప్రసాద్, వెంకటరామిరెడ్డి, వై ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మాలోతు రమాదేవి** W/o: **లాలు, వయస్సు** : 33సం॥లు, **వృత్తి** : కూలీ, **నివాసం** : కైకొండాయిగూడెం గ్రామము, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబు రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం రెవిన్యూ గ్రామము, వి. వెంకటాయపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామకంఠం నందు గల విస్తీర్ణము : 107.00 చ॥గ॥ లేక తత్సమానం : 89.46 చ॥మీ॥ విస్తీర్ణము, **డాక్యుమెంట్ నెం.6570/2022** గల అసెస్మెంట్ నెం.314, H.No. 2-98 అందులో నిర్మాణము కాబడి ఉన్న AC sheet Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం :275.12 చ॥అ॥ మరియు అందు గల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ సమస్త ఫిక్చర్స్ సహితముగా గల ఈ ఈస్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** బానోతు పీక్ల గారి వ్యవసాయ భూమి, **పడమర** : బానోతు రాము గారి ఇల్లు, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణము** : బానోతు నాగేశ్వరావు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సోమవారం పార్టీ మధిర నియోజకవర్గ నాయకుడు బొమ్మెర రామ్మూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు.

పేరు మార్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, ఇ.నెం. 2-139/4, బసప్ప క్యాంప్, సారపాక గ్రామానికి చెందిన **కైపు వెంకట నాగమణి** W/o. అచ్చిరెడ్డి, అను నేను **కైపు నాగమణి**, గా పేరు మార్చుకున్నాను. 05-02-2024వ తేదీన అఫిడవిట్ ప్రకారం లాయర్ పడవల శ్రీనివాస్ గారి ద్వారా మార్చుకోవడం జరిగింది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

IN THE COURT OF THE HON'BLE X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
ARB.O.P.No. 75 of 2021
Between:
Ajay Infra Projects Pvt. Ltd,
Represented by its Director,
Boodati Subba Rao ...Petitioner
And
Late. Sri.Boggarapu Sitaramaiah,
S/o.Late B.Venkayya, Died per Lrs.
Boggarapu Prabhakar Rao & 9 ors
...Respondents
To
1) Smt. Samineni madevi
W/o. S. Nagaiah.
D/o. Late.Sri. Boggarapu Sitaramaiah,
Occ: House Wife, Age: Major
R/o. Sridevi Apartments, Lenin Nagar,
Khammam City & District.
2) Sri. Boggarapu Prabhakar Rao.
S/o. Late.Sri. Boggarapu
Sitaramaiah, Age: Major, Occ: Business,
R/o. Pandithapuram Village,
Kampalli Mandal, Khammam District.
3) Sri. Boggarapu Venkat Rao.
S/o. Late.Sri. Boggarapu Sitaramaiah,
Age: Major, Occ: Business,
R/o. Pandithapuram Village,
Kampalli Mandal, Khammam District.
4). Smt. K. Dakshayani,
W/o. Late. Boggarapu Sitaramaih,
Age: Major, Occ: House Wife,
R/o. H-No. 2-93/91/93/B,
Seetharamaih College of Nursing,
Suraram Colony, Hyderabad.
5) B. Rukmini,
W/o. Late. Boggarapu Sitaramaaih
Plot No. 217/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad
You are hereby put to notice that above referred Petitioner has filed, above ARB. Petition U/s 9 of Arbitration and Conciliation Act. In this regard, the above Hon'ble court has ordered for taking out publication against you and posted said matter on 14.03.2024 for your appearance. If you fail to appear on said date before above Hon'ble court at 10:30 a.m. either in person or through counsel, and submit your version, the Hon'ble court will proceed and dispose of above Petition hearing the other parties to proceedings.
"By order of court"
Sd/- G.SHASHIDHAR REDDY
(TS/708/1992), Advocate
Office at 306,III Floor,V.N.R complex,
Kachiguda.Hyderabad-27
9849036891

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లి, మార్చి 4: సత్తుపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజలకు మెరుగైన సేవ లందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 2024-25 అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా పాలకవర్గం ఆమోదించింది. మొత్తం ఆదాయం రూ.382 కోట్లు వ్యయం రూ.381 కోట్లు, మిగులు బడ్జెట్ రూ.128 కోట్లుగా పాలకవర్గం చూపించగా ఆమోదించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బడ్జెట్‌లో అనవసరపు ఖర్చులు తగ్గించుకోవాలని, మున్సిపల్ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రాగమయి

పాఠశాలలో పచ్చని చెట్లు నరికివేత

రేలకాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను నరికి వంట చెరుకుగా ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు ఈచెట్ల కిందనే కూర్చొని చదువుకుంటారు. హెచ్ఎం, వార్డెన్ చెట్లను నరికించారని విద్యార్థులు తెలిపారు. వంట చేసేందుకు నరికిన చెట్ల కలపను వినియోగిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో కట్టెల పొయ్యి మీద వంటలు చేయవద్దని ఐటీడీఏ పీవో ఆదేశాలు జారీ చేసినా అదేమి పట్టించుకోలేదు. ఉన్నత అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ అనుమతి, ఉపాధ్యాయులతో తీర్మానం లేకుండా చెట్లను నరికి వంటకు వాడుతున్నారు. ఈవిషయమై డీటీడబ్ల్యూవోను వివరణ కోరగా.. 'కట్టెల పొయ్యిపై వంట చేయొద్దని గతంలోనే ఆదేశించాం. కట్టెల పొయ్యిపై వంట చేసినట్లు మా దృష్టికి వస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.' అని సమాధానమిచ్చారు. - కారేపల్లి,మార్చి 4

ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం రూరల్, మార్చి 4: ప్రత్యేక డ్రైవ్‌లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ధరణీ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. నిర్ధేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ అధికారులు, ఆర్ఐలు, డీటీలతో కూడిన బృందం అర్జీదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐలు క్రాంతి, ప్రసాద్ పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఆశ్రమ పాఠశాల సందర్శన

విద్యార్థులతో మాట్లాడుతున్న శంకర్‌రావు

కారేపల్లి, మార్చి 4: మండలంలోని శాంతినగర్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సోమవారం రాష్ట్ర గిరిజనశాఖ కమిషనర్ ప్రత్యేక అధికారి కే శంకర్‌రావుసందర్శించారు. పదోవ తరగతి పరీక్షల్లో నూరు శాతంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఏటీడీవో జహీరుద్దీన్, ఏసీఎంవో డీ నాగేశ్వరరావు, హెచ్ఎం నామా నాయక్ ఉన్నారు.

టెన్త్ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో సోమశేఖరశర్మ

వేంసూరు, మార్చి 4: పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పరీక్షల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించేలా మంచి తర్ఫీదును ఇవ్వాలని డీఈవో సోమశేఖరశర్మ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలంలోని చౌడవరం, మర్లపాడు ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కారేపల్లి, మార్చి 4: అక్రమంగా నిల్వ ఉంచిన 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లయ్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. మండలంలోని బీక్యాతండాకు చెందిన విజయ, రాములు, బన్సీల వద్ద 12క్వింటాలు, లావుడ్యాతండాకు చెందిన భూక్య సాగర్, రాములు, రాందాస్‌ల వద్ద నుంచి 23 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని సివిల్ సప్లయ్ డీటీ విజయ్‌కుమార్ తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని కారేపల్లి రేషన్ దుకాణానికి తరలించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రేపు ఖమ్మంలో జాబ్ మేళా

మామిళ్లగూడెం, మార్చి 4 : జిల్లా ఉపాధికల్పనాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ బుధవారం ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఖమ్మానికి చెందిన డొసైల్ ఆన్‌లైన్ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ స్టోర్‌లో పని చేయుటకు అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్తం

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

కూసుమంచి, మార్చి 4: ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని గురువాయిగూడెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ నెల11న సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు.

11వరకు పోలీస్ యాక్ట్ అమలు

మామిళ్లగూడెం, మార్చి 4 : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ నెల 11వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పోలీస్‌యాక్ట్ యధావిధిగా అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, డీజేలు నిర్వహించవద్దని పేర్కొన్నారు.

96 శాతం పోలియో చుక్కల నమోదు

పెనుబల్లి, మార్చి 4: ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను సోమవారం ఇంటింటికి తిరిగి ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు వేశారు. ఇప్పటి వరకు 96 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మిగిలిన వారికి మంగళవారం వేయనున్నట్లు సిబ్బంది తెలిపారు.

పట్టాలిచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

పెనుబల్లి, మార్చి 4: గత ప్రభుత్వం గృహలక్ష్మి పేరిట పట్టాల్చిన వారందరికీ ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్, ఈవోఆర్డీకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు రూ.5 లక్షలతో పాటు, కేంద్ర ప్రభుత్వం మరో 10 లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి తక్షణమే ఇళ్లస్థలాలు ఇవ్వాలన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఆక్రమణ

ఖాళీ చేయించిన తహసీల్దార్

కూసుమంచి, మార్చి 5: మండలంలోని దుబ్బతండాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను తండాకు చెందిన కొంతమంది ఆదివారం రాత్రి ఆక్రమించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సురేశ్ ఆక్రమణదారులతో మాట్లాడి మూడు రోజుల్లో గ్రామసభ పెట్టి అర్హులను కేటాయిస్తామని సర్ది చెప్పడంతో ఆక్రమించిన ఇండ్లను ఖాళీ చేశారు. ఆయన వెంట ఆర్ఐ లింగమూర్తి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మజీద్ కమిటీ అధ్యక్షుడిగా అహ్మద్ అలీ

కూసుమంచి, మార్చి 5: కూసుమంచి మండజీద్ కమిటీ అధ్యక్షుడిగా అహ్మద్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని సోమవారం మజీద్ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎండీ హపీజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఫజల్, సహాయ కార్యదర్శిగా షేక్ లాల్‌సాబ్, కోశాధికారిగా ఐస్‌మిల్ ఎండీ నజీర్‌ను ఎన్నుకున్నారు.

శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు

కూసుమంచి, మార్చి 5: కూసుమంచి మండల విద్యాశాఖాధికారి కార్యాలయం (ఎంఆర్‌సీ)లో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. గతంలో ఒక్క ఆధార్ సెంటర్ మాత్రమే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడేవాళ్లు. ప్రస్తుతం ఈ కేంద్రం ఏర్పాటుతో చేయడంతో ఇబ్బందులు తొలగనున్నాయి.

సుందరరావు మృతికి నివాళి

మధిరరూరల్, మార్చి 4: మండల పరిధిలోని మాటూరుపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు మెంబర్ బొల్లెద్దు సుందరరావు సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. సుందర్‌రావు భౌతికకాయాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. తాటికొండ వెంకటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, బుల్లెద్దు వెంకయ్య, రావూరి రామారావు, కందుల భాస్కర్‌రావు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ఏర్పాటు

తిరుమలాయపాలెం, మార్చి 4: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు ఉంటే హెల్ప్‌డెస్క్ ద్వారా వాటిని సవరిస్తామని జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తెలిపారు. మొదటి రోజు 40 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

టీజీవో అధ్యక్షుడు ఏలూరికి సన్మానం

ఖమ్మం, మార్చి 4 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావును ఖమ్మం జిల్లా అవుట్ సోర్సింగ్ జేఏసీ సంఘం నాయకులు సోమవారం సన్మానించారు. ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

రాంనారాయణకు పరామర్శ

ఖమ్మం, మార్చి 4 : ఖమ్మం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రాంనారాయణను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ నాయకురాలు మల్లు నందిని సోమవారం పరామర్శించారు. ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఆయన ఇంటికి వచ్చి పరామర్శించారు. వారివెంట సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, మహ్మద్ మౌలానా, జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, సౌజన్య తదితరులు ఉన్నారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన

మధిర, మార్చి 4: పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఈ నెల 3 నుంచి ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్లు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే మధిర, బోనకల్లు, ఎర్రుపాలెం, ముదిగొండ, చింతకాని మండలాల్లో రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మధిర శివాలయంలో ఏర్పాట్ల పరిశీలన

మధిర, మార్చి 4: మహాశివరాత్రి సందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబుతో కలిసి మధిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డీ.మధు, పట్టణ ఎస్సై నారబోయిన సంధ్య మధిర శివాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. నిడమానూరి వంశీకృష్ణ, అద్దంకి రవికుమార్, మాగం ప్రసాద్, షేక్ జహంగీర్, బాహాటం శ్రీనివాసరాజు, వనజ పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవాకేంద్రం ప్రారంభం

పెనుబల్లి, మార్చి 4: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాపాలన సేవాకేంద్రాన్ని ప్రారంభించారు. ఆరు గ్యారెంటీ స్కీంలపై దరఖాస్తులు, సమస్యలను ప్రతిరోజూ పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో కిశోర్, సూపరింటెండెంట్ అచ్యుతవల్లి పాల్గొన్నారు.

ఇంటి పన్నులు హేతుబద్ధంగా నిర్ణయించాలి

వైరాటౌన్, మార్చి 4: వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు హేతుబద్ధంగా నిర్ణయించాలని మాజీ ఎంపీపీ బొంతు సమత డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో కురుగుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమత మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు ఎక్కువగా ఉన్నాయని, రెండు గదుల రేకుల ఇంటికి వేలాది రూపాయలు పన్ను వసూలు చేయడం దారుణమన్నారు. అధికారులు ఇంటింటికి సర్వే చేసి పన్నులు తగ్గించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను విద్యుత్‌శాఖ రూపొందించిన జాబితాలో కొందరి పేర్లు లేవని, ఎవరికి, ఎక్కడా ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని అన్నారు.

ఏడు పంచాయతీలకు రూ.15.50 లక్షలు

మాట్లాడుతున్న ఎంపీపీ బెల్లం ఉమ

ఖమ్మం రూరల్, మార్చి 4: వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఎంపీపీ బెల్లం ఉమ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ ప్రగతి నివేదికలను వినిపించారు. అనంతరం ఎంపీపీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. గ్రామీణ నీటి పారుదలశాఖ అసిస్టెంట్ ఇంజినీర్ మాట్లాడుతూ.. మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు రూ. 15.50లక్షలు మంజూరయ్యాయన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎస్ కుమార్, ఎంపీవో రాజారావు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

హెల్ప్‌డెస్క్